# అడల్ట్స్ ఓన్లీ కథ



A

# కాంక్షారమ్య

రాత్రి అరజాము పొద్దు గడిచింది. శాంతి సమయాల్లో, రాజాధిరాజ, రాజపరమేశ్వర, మూరు రాయరగండ శ్రీశ్రీశ్రీ కృష్ణదేవరాయ మహీపాలురు, శయన మందిరం చేరే వేళ అయింది. దానికి గుర్తుగా నగారా మోగింది.

రాజు శయన మందిరం కన్నుల పండువుగా వుంది.

గోడలనిండా అందమైన చిత్రాలు లిఖించబడి వున్నాయి.

ఒక గోడమీద మూడు ధారావాహిక చిత్రాలున్నాయి. మొదటి చిత్రంలో ఒక యువకుడు ఒక యువతిని దొంగ చూపులు చూస్తున్నాడు. దానికింద 'అదర్శనే దర్శన మాత్ర కామా' (చూడనంత వరకు చూడాలని అనిపిస్తుంది) అన్న వ్యాఖ్య లిఖించబడి వుంది. రెండవ చిత్రం కింద 'దృష్ట్వా పరిష్వంగ సుఖాయలోలా' (చూచాక కౌగిలించుకోవాలనిపిస్తుంది) అన్న వ్యాఖ్య వుంది. ఆ చిత్రాన్ని ఒక కోణంలో చూస్తే యువతీ యువకుడూ యిద్దరూ విడివిడిగా కనిపిస్తారు. మరో కోణంలో చూస్తే బిగికౌగిలిలో వున్నట్లు కనిపిస్తారు. ఇక మూడవ చిత్రం గూడా అలాంటిదే! ఒక కోణంలో యువతీ యువకుడూ విడివిడిగానూ, మరో కోణంలో ప్రేమపారవశ్యంలో తల మునకలవుతూనూ కనిపిస్తారు. 'ఆ లింగి తాయా పునరాయతాక్ష్యాం, ఆశాస్మహే విగ్రహయోరభేదం' (కౌగిలించుకున్నాక రెండు శరీరాలు ఒకటై

'నిశాపతి'

పోవాలనిపిస్తుంది) అని వుంది దానిక్రింద.

భర్తృహరి శ్లోకానికి ముగ్ధుడై రాజు స్వయంగా చిత్రించుకున్న చిత్రాలు అవి.

ఈ చిత్రకళా నైపుణ్యాన్ని రాయలు, అజంతా



గుహల్లో చిత్రాలు నిర్మించిన ఆంధ్ర చిత్రకారుల వారసుల్ని పిలిపించుకుని, వారి దగ్గర నేర్చుకున్నాడు, భిన్న కోణాల్లో భిన్నంగా కనిపించే, ఈ కళని.

మరో గోడ మీద ఒక యువతి శరీరాన్ని ఓ వసనం వదులు వదులుగా చుట్టుకుని వుంది. ఆమె నడుం చుట్టూ యువకుని చెయ్యే లేకపోతే అది ఎప్పుడో జారి కిందపడిపోయి వుండేది. ఆ సన్నని వలిపెం ఆమె వంటిమీద వున్నా లేనట్లే అందాలన్నీ బహిర్గతం అవుతున్నాయి. దానిక్రింద కాళిదాస మహాకవి వాక్కు- 'జ్ఞాతా స్వాదో వివృత జఘనాకో విహాతుం సమర్థః' అని రాసి వుంది.

**శృంగార కథల పోటీలో వెయ్యి రూపాయల బహుమతి అందుకున్న రచన**

మరోవంక కొన్ని శ్రేణీ చిత్రాలున్నాయి. అతడు ఆమె ఎద పొంగులకేసి చూస్తూ వుంటాడు. కానీ చూపులు నిలవవు. ఒక్కో చిత్రంలో ఒక్కో కోణంలో వుంటాయి. అన్నింటికీ కలిపి ఒకే వ్యాఖ్య.

''గడసరీ! నీ చూపులు అటూ యిటూ కదులుతున్నాయెందుకు?''

''సొగసరీ! మరి నీ వక్షో సంపదలో యిరుక్కుపోయిన నా చూపుల బాణాల్ని వెలికి లాగాలంటే అటూ యిటూ కదిలించొద్దా?''

సాధారణ సమయాల్లో - అంటే పరిచారికలు, చెలికత్తెలు, అటూ యిటూ తిరిగే సమయాల్లో, ఈ చిత్రాలపై ఓ తెర కప్పివుంటుంది.

రాజ దంపతుల శయన వేళల వారికి మాత్రం కనువిందు చేసేందుకే ఆ చిత్రాలు.

★ ★ ★

నగారా మోత వినగానే కలకలం మొదలైంది. అవరోధ జనమంతా అటూ యిటూ పరిగెడుతూ కాళ్లు తొక్కుకుంటున్నారు. తర్వాత కొంత సేపటికి శయనమందిరంలో రాజూ, రాణీ ఏకాంతంలో మిగిలారు.

తిరుమల దేవి రాయల పాదాలకు ప్రణమిల్లింది. రాయలు వెంటనే ఆమెని గుచ్చి ఎత్తి కౌగిలించుకున్నాడు.

అలాగే తల్పం మీద చేరి, ఒకరి శరీరపు వెచ్చదనాన్ని మరొకరు అనుభవిస్తూండగా, తుంటరి మణిదీపం తన కాంతిని రాణి వక్షోభాగం మీద ప్రసరింపజేసింది.

రాయలు మీసాల చాటున చిరునవ్వు దాచుకుంటూ.

''అమావాస్య నాడు చంద్రుడు కనిపిస్తాడా?'' అని అడిగాడు రాణిని.

''ఊహు!''

''పోనీ, పూర్ణిమ నాడు నక్షత్రాలు?''

''కనిపించవు. ఏవిటో ఈవేళ లోక పరిరక్షకులు మాకు పరీక్షకులైనారు?!'' అన్నది రాణి.

రాయలు నవ్వి.

''కాని వెన్నెల వెల్గు నక్షత్రకాంతి
ఒహోహో కనుగొంటి రెంటి నే
నొక్కమారె
నా కవుంగిట నలిగిన నాతిమేన
కల్గు పులకాంకురాల, నఖక్షతాల'' అన్నాడు.

రాణి అప్రయత్నంగా తన ఎదపై వలిపం పైకి లాక్కుంది.


''మబ్బులు కమ్మేశాయి. ఇహ నక్షత్రాలూ లేవు. చంద్రుడూ లేడు'' అన్నాడు రాయలు.

''సుడిగాలి తల్చుకుంటే మబ్బులో అడ్డా?'' అనేసి చటుక్కున నాలిక కరుచుకుంది రాణి.

రాయలు ఆమె కంఠంలోని ఆహ్వానాన్ని గ్రహించి ఆమె కళ్లలోకి సూటిగా చూస్తూ చిరునవ్వు నవ్వాడు చిలిపిగా.

తిరుమల దేవి చిరు అలకతో, ''అవునులెండి! మేం అబలలం! బైటపడిపోతాం! మీరంటే అన్నింటా సమర్థులు. పరకాంతా సక్తులై శరీరంలో పులకలు పొటమరించినా, అవి 'సుకవి నికర గుంఫిత కావ్య స్మృతి రోమాంచా' లని మీ కొలువులో కవులతో రాయించుకోగలరు'' అని మేలమాడింది.

రాయలు నవ్వుతూ, ''ఆ మాట అన్నది మీ అరణపుకవే గదా! అయినా మరుములికి వంటి తిరుమల వుండగా మేం పరకాంతా సక్తులం కావలసిన ఖర్మ ఏం పట్టింది?'' అన్నాడు.



''ఏమో! రాజుల్ని 'తన ప్రియుడు' అని ఏ స్త్రీ అనుకోకూడదు. వాళ్లు నూతన ప్రియులు'' అంది తిరుమల దేవి రాయల్ని ఓరగంట చూస్తూ.

''అవును. రాజులు నూతన ప్రియులే కాదు నిత్య నూతన ప్రియులు. నీవు 'నిత్య నూతన'వు'' అంటూ, ఈ సంభాషణ యిలాగే సాగితే రాగల ప్రమాదం గుర్తించిన రాయలు, తిరుమలదేవి మళ్లీ మాట్లాడడానికి అవకాశం లేకుండా ఆమె పెదవుల్ని తన పెదవులతో మూసేశాడు.

★ ★ ★

సరిగ్గా అదే క్షణంలో యవనిక మాటునుండి ఒక ప్రత్యేక దూత కంఠం వినిపించింది. ఆ దూతకి రాజుతో ఏ సందర్భంలోనైనా మాట్లాడే విశేష అధికారం వుంది.

''ప్రభువులు క్షమించాలి. శిరఃప్రధాని తిమ్మరుసయ్యగారు తమని వున్నపళంగా దర్శనం యిప్పించమని కోరుతున్నారు''

ఒక్క క్షణం పెదవుల ముందరి అమృతభాండాన్ని ఎవరో లాగేసినట్లు అనిపించింది రాయలకు. అయితే అది ఒక్క క్షణమే! మరుక్షణం దిగ్గున లేచి, ఉచిత వసనాలు ధరించి, తిరుమలదేవికి ఒక చిరునవ్వుతో వీడ్కోలు తెలిపి బైలుదేరాడు రాయలు.

రాయలు, అప్పాజీ రహస్య సమాలోచనా మందిరం లోనికి వెళ్లి తలుపులు వేసుకున్నారు.

## ప్రేమ కబుర్లు చెబుతా!

**అనుకోని విధంగా అవకాశాల్ని అందిపుచ్చుకుని ఆనక చతికిలబడిపోతున్న తారల సంఖ్య బాగానే ఉంది. ఇప్పుడు సూపర్ భామ అయేషాటకియాని దీనికి ఉదాహరణగా తీసుకోవచ్చు. సూపర్ సినిమా తర్వాత టిప్‌టాప్‌గా మారిపోయి అవకాశాల విషయంలో అందరికంటే మెరుగ్గా ఉంటుందనుకున్న అయేషా ఎందుకో కుదేలైపోయింది. నా ఇమేజికి తగ్గ కథ లభించకపోవడమే ఇందుకు కారణం అంటున్న అయేషా ప్రేమలో పడినట్టుంది. అందుకేనేమో ఆ ప్రేమ కబుర్లు త్వరలో చెబుతానంటోంది.**

★ ★ ★

రాత్రి రెండవ యామం దాటింది.

రాయలూ, అప్పాజీ యింకా బైట పడలేదు. తిరుమల దేవికి నిద్ర ముంచుకొస్తున్నది. రాణివాస నియమాలు, తను ప్రభువుకంటే ముందుగా తల్పాన్ని ఆక్రమించడాన్ని తీవ్రంగా పరిగణిస్తాయి.

అందుకే, ఆమె మంచం మీద కూర్చున్నది కూర్చున్నట్లుగానే పాదాలుంచే దిశవైపు తలపెట్టుకుని పడుకుంది అంటే, ఆమె నడుం పై భాగం మాత్రం మంచంపై వుండగా, పాదాలు నేలమీదే ఆని వున్నాయన్నమాట!

మూడవ జాము గూడా గడిచాక, రాయలు రహస్య మందిరం నుండి బైటపడ్డాడు.

ఆయన మనసంతా అలజడిగా వుంది. ప్రేమవేణువు మ్రోగవలసిన వేళ ఆ ఎదలో రణభేరి నినదిస్తున్నది. అప్పాజీ వారు సెలవిచ్చినట్లు, యుద్ధమే అనివార్యమైతే అది తనకి ప్రతిష్ఠాత్మకమైన యుద్ధం అవుతుంది.

ఆ ఆలోచనలతోనే రాయలు శయనమందిరం సమీపించాడు. శయ్యపై ముగ్ధ మనోహరాకృతితో తన పట్టపుదేవి పవళించి వుంది. ఆమెకు నిద్రాభంగం చెయ్యడానికి మనసొప్పక, అలాగే మంచంపై మేను వాల్చాడు.

సరిగ్గా అదే సమయంలో, రాణి కలత నిద్రలో పాదాలని పల్యంకం పైకి లాక్కోడం, ఆ సమయంలోనే ఆమె పాదాలు రాజు తలకు తగలడం జరిగిపోయింది.




అంతే! ఆయన వున్న మనఃస్థితిలో అది బుద్ధిపూర్వకమా, పొరపాటా అన్న ఆలోచన ఆయనకు రాలేదు. వచ్చిందల్లా ఆగ్రహం ఒక్కటే! వెంటనే లేచి వెళ్లి పక్కనే వున్న మరో చిన్న మంచం మీద పడుకున్నాడు.

అంటే, మహారాణికి 'పృథక్ శయ్య' అనే శిక్ష విధించాడన్నమాట!

★ ★ ★

తెల్లవారిన దగ్గర్నించీ మౌనయుద్ధం ప్రారంభం అయింది. రాజు కోపానికి కారణం ఏమిటో, తను చేసిన నేరం ఏమో రాణికి తెలీదు. రాణికి తెలీదన్న విషయం రాజుకి తెలీదు. తనని అవమానించి ఏమీ ఎరుగనట్లు వున్నదని రాజుకి ఆమెమీద కోపం మరింత ఎక్కువయింది. అయితే ఆ కోపాన్ని ఆయన ప్రదర్శించలేదు. ఎందుకంటే అది అంతఃపుర రహస్యం. పైగా తమది 'రాజకీయ వివాహం'. ఈ సంకట పరిస్థితిలో తను కఠినంగా వ్యవహరిస్తే ఉన్న శత్రువులకి తోడు కొత్త శత్రువుల్ని ఆహ్వానించడమే!

తనది రాజకీయ వివాహం అన్న విషయం గుర్తుకు రాగానే రాయలకు చిన్నాదేవి గుర్తొచ్చింది. ఆమె, తాను, మారువేషాల్లో చూసిన సామాన్య జీవితమూ, దానిలో నైర్మల్యమూ గుర్తొచ్చాయి. ఎంత ఆనందం వుండేది ఆరోజుల్లో! తన 'ఆముక్తమాల్యద' చదివిన వాళ్ళు, 'రాయలు మహారాజైనా సామాన్య ప్రజా జీవితాన్ని ఎంత చక్కగా చిత్రించాడు' అని ఆశ్చర్యపోతుంటారు. 'వర్షాకాలంలో సామాన్య గృహస్థుల పాట్లు, రెడ్ల జీవన విధానం, పంట కాలవల్లో బాతులు, ఇసుకలో పూడ్చిన కొబ్బరిబోండాలు యివన్నీ ప్రభువు ఎప్పుడు చూశాడా అని విస్మయపోతూంటారు. వాళ్లకేం తెలుసు? చిన్నాదేవితో తను గడిపిన ప్రతిక్షణం, తన కోసం తను 'కృష్ణదేవుడి'గా జీవించిందనీ, కోటలో జీవితం యితరుల కోసం 'రాయలు'గా జీవిస్తోన్నదనీ!

చిన్నా గుర్తుకు రాగానే రాయల పెదవులపై చిరునవ్వు మొలకలెత్తింది. 'నడుము అనే ఆకాశం మీద చలించే జక్కువలు వక్షోజాలు' అన్న తన వర్ణనని అందరూ 'అద్భుతం' అన్నారు. కాని దానికి ప్రేరణ చిన్నా సౌందర్యమే నన్న రహస్యం మాత్రం తన కొక్కడికే తెలుసు. 'మధ్యే క్షామా!' అన్న కాళి



## సమ్‌థింగ్ స్పెషల్

అసిన్ హవాతో కొంచెం వెనుకబడిన అందాలభామ త్రిష మళ్ళీ తన సత్తాని చాటుకోవాలనుకుంటోంది. ఈమధ్య తమిళంలో ఆమె నటించిన 'సమ్‌థింగ్..సమ్‌థింగ్' కలెక్షన్ల వర్షం కురిపించడంతో ఆమె ఆ ఆనందంలో తడిసి ముద్దవుతోంది. ముందు ముందు తన హవా అలాగే కొనసాగుతుందని ధీమాగా చెబుతోంది. 'స్టాలిన్' చిత్రంతో తెలుగులో మళ్ళ కొత్త శకం ప్రారంభమవుతుందంటోంది త్రిష.

దాసుని సైతం మాటల కోసం తడుముకునేలా చేయగల చిన్నా!!

రాయలు భారంగా నిట్టూర్చాడు.

అప్పాజీ ఎలాగైతేనేం చివరికి చిన్నాని కోటలో అడుగుపెట్టనిచ్చారు గాని మహారాణి పదవి దక్కనియ్యలేదు.

రాజకీయ కారణాల వల్ల తను ముక్కూ మొగం ఎరుగని తిరుమలదేవిని తెచ్చి పట్టపురాణిగా తన నెత్తిమీద కూర్చోబెట్టాడు!

అయ్యో! తను యివాళ యిలా ఆలోచిస్తున్నాడేమిటి? అప్పాజీ ఏం చేసినా తన మేలుకోసమేగదా చేశారు?!



## స్టయిలే..స్టయిల్

**రోజురోజుకీ మారుతున్న ఫ్యాషన్స్ మనం సినిమా తారల నుంచి చూసి నేర్చుకుంటుంటాం. అంటే సినిమా తారలు ఎంత అడ్వాన్స్‌గా ఉంటారో మనకి అర్థమవుతుంది. 'మన డ్రెస్ స్టయిల్‌ని బట్టి మన గ్లామర్ ఆధారపడి ఉంటుంది. అందుకనే నేను సినిమా ఇండస్ట్రీకి వచ్చినప్పటినుంచీ మంచి డిజైనర్‌ని ఎంపికచేసుకుంటున్నాను' అంటూ తన గ్లామర్ సీక్రెట్‌ని అందంగా చెబుతోంది కోయినా మిత్రా.**

రాయలు గట్టిగా నిశ్వసించి తల విదల్చాడు.

★ ★ ★

ఒక వారం రోజులు గడిచాయి.

ఆరోజు భువన విజయ సభామంటపంలో కవితాగోష్ఠి. నంది తిమ్మనకవి తన పారిజాతాపహరణ కావ్యాన్ని శ్రావ్యంగా చదివి వినిపిస్తున్నాడు. పారిజాత కుసుమాన్ని రుక్మిణి కిచ్చాడు కృష్ణుడు. సత్యభామలో అహం దెబ్బతిన్నది. తనని అందరికన్నా ఎక్కువ ప్రేమిస్తున్నానని కృష్ణుడు చెప్పేదంతా అసత్యమేనా? ఈ సత్యాపతి ఇంత అసత్యాపతా? అహం అహంకారంగా మారింది. ఫలితంగా సత్యభామ కృష్ణుణ్ణి కాలితో తన్నింది.

మరో సందర్భంలో అయితే తిమ్మనార్యుడు ఆ వర్ణనా, ఈ వర్ణనా చేస్తూ తాపీగా రాసేవాడే! కాని యిప్పుడు సమయం లేదు. ఇక్కడ తన ఆశయం వేరు! ఇది రాచకార్యం! అందునా అంతఃపుర రహస్యం! ఎవరికి కోపం వచ్చినా కార్యం చెడుతుంది. అందుకే ఎంతో జాగ్రత్తగా సత్యభామ శ్రీకృష్ణుడి శిరస్సును తన పాదాల్లో 'తొలగం ద్రోచె' అన్నాడు. సత్యభామ స్థానంలో తను చిన్నప్పటి నించీ కన్నకూతురిలా చూసుకున్న తిరుమలమ్మ కళ్ల ముందు మెదుల్తోంది.

తన కావ్యం రాయల మనస్సు మార్చగలిగితే! తన జన్మ చరితార్థం అయినట్లే! తిరుమలమ్మ కాపురం కుదుటబడడం కంటే తనకి కావలసింది ఏముంది?

వింటోన్న రాయలకి మాత్రం ఒళ్ళంతా తేళ్లు, జెర్రులు పాకుతున్నట్లు వుంది. తనకి ఏకాంతం కావాలని సభ చాలించి వెళ్లిపోయాడు.

ఎంత అహంకారం ఈ తిరుమలదేవికి?!

అంతఃపుర రహస్యాన్ని రచ్చకీడుస్తుందా? భార్యాభర్తల ఆంతరంగిక విషయాల్లో మూడో వ్యక్తికి ప్రమేయం కల్పిస్తుందా?

ఏం? అసలేం జరిగిందని తననే నిలదీసి అడగొచ్చుగా?

ప్రేమతో దరిజేరి అడిగితే తను మనసులో మాట చెప్పేవాడు కాదా?

ఒకళ్లతో ఒకళ్లు హాయిగా మనసులు విప్పి మాట్లాడుకుంటే, ఆ రాజీ ఎంత అందంగా, సుకుమారంగా వుంటుంది?

భార్యాభర్తల అనుబంధం అంటే యిదేనా?

అవును! తమ మధ్య బంధం తప్ప అనుబంధం ఎక్కడిది?

వ్యూహం తప్ప స్నేహం ఎక్కడిది?

హఠాత్తుగా రాయలకు తిరుమలదేవి మందిరంలో గడచిన ఆ చివరి రాత్రి గుర్తొచ్చింది. అప్పాజీ వారి ఆదేశంతో ఆవిరైన తన ఆవేశమూ గుర్తొచ్చింది. అప్పటి ఆమె రూపం అతని కన్నుల ముందు మెదిలింది.

ఆమె పెదవి సన్నగా ఒణుకుతోంది. కన్నులు కాంక్షారమ్యాలైనాయి. చేతులు కౌగిలిని వీడలేనంటున్నాయి.

ఆ పెదవికి తన పెదవితో ధైర్యం చెప్పాలనీ, ఆ కన్నుల్లోని అరుణిమని అలసటగా మార్చాలనీ ఎంత అనిపించింది తనకి?

తను అనవసరమైన అపోహలకి లోనై ఒక ప్రణయైక జీవనిని వ్యధకి గురిచేస్తున్నాడా? తననే జీవిత సర్వస్వంగా నమ్ముకుని వచ్చిన సుందరికి ద్రోహం చేస్తున్నాడా?

తను తప్పుదారిలో ఆలోచిస్తున్నాడా?

కృష్ణరాయలలో అహం మళ్లీ పడగ విప్పింది.

కాదు! కానే కాదు!

ఇదంతా తను అందగత్తెనన్న ఆధిక్య భావనే!

హు! అందం!

రాజాంతఃపురాల్లో పెరిగిన అసూర్యం పశ్యలకి ఆపాటి అందం వుండదా?

తనలా బాల్యంలో క్లేశభరితమైన జీవితం గడిపిందా?

చిన్నాలా సామాన్య జీవితం గడిపిందా?

రాయలు నిర్ణయాని కొచ్చాడు.

ప్రస్తుత పరిస్థితుల్లో తనకి మనశ్శాంతి యివ్వగలిగింది చిన్నా ఒక్కతే! ఆమె ఒడిలో తలపెట్టి పసివాడి వలె తను సేదదీరగలడు.

రాయల మనస్సు 'చిన్నా! చిన్నా!!' అని ఆక్రోశించింది.

★ ★ ★

రాయల వారు చిన్నాదేవి మందిరం వదిలి రావడం లేదనీ, తిరుమల దేవిమందిరం కేసి కన్నెత్తి కూడా చూడడం మానేశారనీ వదంతులు మొదలయ్యాయి. రాయలు రాణికి 'పృథక్ శయ్య' విధించాడని గూడా గుసగుసలు బయలుదేరాయి.

★ ★ ★

అల్లసాని పెద్దనామాత్యులవారి గృహంలో, ఆయనా, నందితిమ్మనా సమావేశమై ఉన్నారు. అల్లసాని వారు ఉయ్యాల బల్లపై కూచుని ఊగుతూ, కర్పూరవిడెం సేవిస్తున్నారు. వారి కనుసన్నల్ని అందుకున్న తాంబూల కరండ వాహిక తిమ్మనార్యులకీ విడెం అందించింది. పెద్దనగారు కనిపించీ కనిపించకుండా ఆమెని వెళ్లిపొమ్మని సంజ్ఞ చేశారు. ఆమె వెళ్లిపోయింది. వెళ్తోంటే ఆమె నిడుపాటి జడ శ్రోణితలమ్మీద ఊగింది ఇసుక తిన్నెల మీద నాగిని ఆడినట్లు.

''పెద్దనార్యా! రాజ ప్రాసాదంలో జరుగుతోన్న విషయాలు తమరి దాకా వచ్చాయి గదా?'' అని ప్రారంభించారు తిమ్మనగారు.

''ఏదో కర్ణాకర్ణిగా! వివరాలు మీ ముద్దు

పల్కుల్తో చెప్తే వింటాను'' అన్నారు అల్లసాని వారు.

''మరేం లేదు. తిరుమలమ్మ వల్ల చిన్న అపరాధం జరిగితే దానికి రాయలవారు ఆగ్రహించారన్న విషయం తమకి తెలీనిది కాదు. చల్లకొచ్చి ముంత దాచడం దేనికి? మా ముద్దు పల్కులూ, ముక్కు పల్కులూ అన్నీ కొరగాకుండా పోయాయి. తమరే ఏదైనా ఉపాయం శలవిస్తారని యిలా వచ్చాను'' అన్నారు తిమ్మనగారు.

పెద్దనగారు నవ్వుతూ, ''పారిజాతాపహరణం' తో కార్యం చక్కబడుతుందటయ్యా, 'రాజతాపహరణం' జరగాలి గాని. అది జరిగే కిటుకేదైనా కనిపెట్టండి. ఈ అలకలు వల్లా, విడి విడి పడకల వల్లా తను ఏం కోల్పోతున్నాడో తనే గ్రహించాలి'' అన్నారు.

## సూపర్ ఉమెన్

**కొన్ని కొన్ని చిత్రాలు ఎంతో స్ఫూర్తిని స్తాయి. అందాలభామ సమీరారెడ్డి ఇప్పుడు తాను సూపర్‌ఉమెన్‌గా మారిపోయియానంటోంది. ఈమధ్య విడుదలైన 'సూపర్‌మెన్' చిత్రాన్ని మూడుసార్లు చూసిన ఈ భామ ఖాళీ టైంలో ఇలాగే హిందీ, ఇంగ్లీష్ చిత్రాలు చూసి తన స్టైయిల్‌ని, ఆలోచనను మార్చుకుంటూ ఉంటుందిట. మొత్తానికి ఈమె జీవనవిధానం చిత్రంగా ఉంది కదూ!**

''ఆ కిటుకులేవో చెప్పగల నేర్పరులనేగా మిమ్మల్ని ఆశ్రయించింది!'' అన్నారు తిమ్మనగారు.

పెద్దనగారు కొన్ని క్షణాలు గంభీరంగా ఆలోచించి తలపంకించారు. వారి మొహంలో క్రమంగా గాంభీర్యం స్థానే మందహాసం చోటు చేసుకుంది.

తిమ్మనగారికేసి తిరిగి, ''సరే, నేను చెప్పేది జాగ్రత్తగా వినండి. లోపల ఎంత కల్లోలం చెలరేగుతున్నా రాయలు తొణకడు. సంప్రదాయం పేరిట జరుగవలసిన లాంఛనాలు అడ్డుకుని బైటపడిపోడు. కాబట్టి ఏదో వ్రతమో, నోమో వంకబెట్టి, రేపు రాత్రి తొలి జాములో రాయలు తిరుమల దేవి అంతఃపురంలోకి వెళ్లేలా మీరు చూడండి. మిగతాది నేను చూస్తాను'' అని అభయమిచ్చారు పెద్దనగారు.

★★★

ఆరోజు రాత్రి అల్లసాని పెద్దనగారు, చాలా పొద్దుబోయిందాకా మేలుకుని, మనుచరిత్రలో వరూధిని సంభాషణల్లో ఓ అదనపు పద్యాన్ని చేర్చారు. ఎంతో ఆలోచించి, ఒక్కో అక్షరం పేర్చి, శిల్పంలా చెక్కి వ్రాశారు. ఆయన ఏ పద్యానికీ అంత సమయం తీసుకోలేదు.


★★★

మర్నాడు యథాప్రకారంగా భువన విజయంలో సాహిత్య గోష్ఠి ప్రారంభమైంది. అల్లసాని వారు తమ మనుచరిత్రలోని ఘట్టాల్ని కొన్ని వినిపించారు. తను రాత్రి రచించిన పద్యాన్ని విడమరచి, విడమరచి శ్రోతల హృదయాలకి హత్తుకునేలా పాడారు. పాడినంతసేపు రాయలను ఒక కంట గమనిస్తూనే వున్నారు.

★★★

ఆ రాత్రి రాయలు తిరుమలదేవి మందిరానికి వెళ్లాడు. పురోహితుడు ఏవో మంత్రాలు చదువుతున్నాడు. రాయల ధ్యాస వాటి మీద లేదు. ఆయన దృష్టి తిరుమల దేవి మొగం మీదనే వున్నది. ఆ మొహంలో ఎంత దైన్యం! ఆ చూపులు దిగంతాల్లో ఎక్కడో చూస్తున్నాయి. వాటిలో ఎంత ఆర్తి!

తనని చూడగానే ఆమె శరీరంలో ప్రకంపనం! చిరుగాలికే జలజలా పూలురాల్చే నిరబూసిన పారిజాతంలా ఆమె తనువు! హంసతూలికతో స్పృశిస్తే కరిగి, నీరై, ఆవిరై పోయేలా వుంది!



పురోహితుడు రాయల్ని ఆమె చేయి పట్టుకోమన్నాడు.

ఆ చేయి పట్టుకోగానే ఆమె శరీరంలో ఉలికిపాటు రాయల నరనరానా వ్యాపించింది. అప్రయత్నంగా ఆ ఉదయం అల్లసాని వారు మృదుమధురంగా పాడి వినిపించిన పద్యం గుర్తొచ్చింది.

''ఎన్ని భవంబులన్ గలుగు, ఇక్షు శరా
సన సాయక వ్యధా
ఖిన్నత వాడి వత్తలయి, కేలకపోలము
లూని, మోమునన్
విన్నదనంబు దోప, కను వేదురునన్
పయిగాలి సోకినన్
వెన్నవలెన్ కరంగు అలివేణుల కౌగిట
జేర్చు భాగ్యముల్''

రాజు మనసు పులకరించింది. ఒడలంతా తీయగా కంపించింది.

'ఆహా! పెద్దనార్యా! నీవయ్యా మహాకవివంటే! ఒక్కో అక్షరంలో, ఒక్కో పద బంధంలో విరహవ్యధార్తురాలైన వనితని బొమ్మ గట్టించావు గదయ్యా!

స్త్రీలో రగిలే వాంఛనీ, ఆ దశలో ఆమె యివ్వగల ఆనందాన్నీ, ఏ వాత్స్యాయనుడర్థం చేసుకున్నాడయ్యా, నీవు చేసుకున్నట్లు!

ఆంధ్రకవితా పితామహా! రేపే మీకు గజారోహణం! ఊహు! కాదు! మీరు ఏకంగా పట్టపుటేనుగుని అధిరోహించి నా సరసన కూర్చోవాలి! మీ మనుచరిత్ర ప్రబంధాన్ని కృతి అందుకుంటూ, దాన్ని పల్లకీలో వుంచి ఊరేగిస్తాను. ఆ పల్లకిని నా చేతుల్తో నేనే మోస్తాను. ఇంతకంటే ఏం చేసి మీ ఋణం తీర్చుకోగలను' అనుకున్నాడు.

అన్య మనస్కంగానే ఆ వ్రతపు తంతు అంతా ముగించుకుని పురోహితుడికి శలవిచ్చి పంపి, రాయలు తిరుమల దేవికి అభిముఖంగా నిలబడ్డాడు.

తిరుమలదేవి మెల్లగా తల యెత్తి చూసింది.

రాయల చిరునవ్వులో పశ్చాత్తాపం, క్షమాభ్యర్ధనా స్పష్టంగా కనిపించాయి.

కనుగొనల్లో మెరుస్తోన్న వాంఛ, ఆహ్వానం మరింత స్పష్టంగా కనిపించాయి.

ఆ రాత్రి వారికి మరో తొలిరాత్రి అయింది.

☆